# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 218 | హైదరాబాద్ | గురువారం | 21- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


### కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు
## ఎందుకు అరెస్టు చేశారు..?

- ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?
- నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

2లో



### ఓటర్ గుర్తింపు కార్డుల
## తనిఖీలో వివాదం

- ఏడుగురు పోలీసులపై ఇసి వేటు

**న్యూఢిల్లీ,నవంబర్20ప్రజాక్షేత్రం:**

ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారం నాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే మిగతా 2లో...



# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

- రుణమాఫీపై చర్చ చేద్దామా
- నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నాం... అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు



**వేములవాడ,నవంబర్20ప్రజాక్షేత్రం:**

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం మిగతా 2లో...

### రాబోయే వారం రోజులపాటు
## ఎముకలు కొరికే చలి

- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**హైదరాబాద్,నవంబర్ 20ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు.హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్ఈఎల్‌లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. మిగతా 2లో..

### ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని
## ఎప్పుడు మరిచిపోను

- గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
- ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా
- వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా
- అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్
- నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
- ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**అమరావతి, నవంబర్ 20 ప్రజాక్షేత్రం:**

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచి పోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. మిగతా 2లో..

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

- 26వ తేదీకి కోర్టు వాయిదా



**హైదరాబాద్,నవంబర్ 20 ప్రజాక్షేత్రం:**

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు మిగతా 2లో...

### జైశంకర్ అనుభవజ్ఞుడైన
## దౌత్యవేత్త మాత్రమే కాదు

- ప్రపంచంలో భారతదేశం పాత్రను బలోపేతానికి గణనీయమైన కృషి
- ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు

2లో



### గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో
## ఒరిగిపోయిన భవనం

- ప్రమాదం జరక్కుండా కూల్చివేతలు
- పరిహారంచెల్లించి కూల్చాలన్న ఓనర్



**హైదరాబాద్,నవంబర్20ప్రజాక్షేత్రం:**

నగరంలోని గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేత చేటపట్టారు. చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేస్తున్నారు.అయితే పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రి ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పూర్తిగా డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు రిపోర్టు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల ప్రక్రియను మొదలుపెట్టారు. గతంలో బహదూర్‌పూరా, జీడిమెట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరగడంతో మిగతా 2లో..

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

- వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**మహబూబ్‌నగర్,నవంబర్20ప్రజాక్షేత్రం:**

సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ మిగతా 2లో...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
గురువారం 21 నవంబర్ 2024

# కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం

- ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయం.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



**నిజామాబాద్ నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

దేశంలో అత్యధిక ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడకుండా సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్ మరియు అన్ని అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం మర్చంట్ అసోసియేషన్ భవన్ లో కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, ఇంజం వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ " 1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,కనుక ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించే చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల ,గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సరికెళ్ళ పోశెట్టి మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మణికొల్ల గంగాధర్ మాదిగ, ఎం ఎం ఎస్ జాతీయ నాయకురాలు యమున, సత్తెక, లక్ష్మి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, ఎం ఎం ఎస్ జిల్లా నాయకురాలు పద్మ, సావిత్రి, సుధ, టౌన్ అధ్యక్షులు మహేష్, బట్టు వెంకట రాములు, బట్టు రమేష్, నాగరాజు, లావణ్య, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు సూర్య అశోక మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

**హైదరాబాద్, నవంబర్ 20 ప్రజాక్షేత్రం:**

లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. నరేంద ర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలపై రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైన ట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అను మతిస్తే దర్యాప్తుపై ప్రభావంపై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయణ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన రిమాండ్‌ని సవాల్ చేస్తూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలో వివాదం

మెదటిపేజీ తరువాయి

సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు. అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఒక ప్రకట న లో స్పష్టం చేసింది. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్రచీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిట ర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదే శిం చారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియ జే యాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియా బాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిషామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధా ర్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.

## గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనం

మెదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు 50 గజాల్లో ఐదు అంతస్తుల్లో భవనం నిర్మించడంపై జీహెచ్ఎంసీ సీరియస్ అయ్యింది. 60శాతం పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. సెట్ బ్యాక్ లేకుండా పిల్లర్లు తవ్వడం వల్లే పక్కనే ఉన్న ఐదంతస్తుల భవనం ఒరిగినట్లు నిర్ధారించారు. అనుమతి లేకుండా సెల్లార్ తవ్విన యజమానిపై కేసు నమోదు చేశారు.కాగా.. బిల్డింగ్ ఒరిగిపోవడంపై భవన యజమాని స్వప్న మాట్లాడుతూ.. పక్కన కొత్త నిర్మాణం చేసేవాళ్ళు సరిగా పిల్లర్ గుంతలు తీయకపోవడంతో తమ బిల్డింగ్ కుంగిపోయిందన్నారు. అధికారులు మాత్రం తమ బిల్డింగ్ కూల్చుతామంటున్నారన్నారు. మాకు న్యాయం చేసిన తర్వాత మాబిల్డింగ్ కూల్చాలి. ఊర్లో ఉన్న ఆస్తులు అమ్ముకుని ఇక్కడ ఈ బిల్డింగ్ కట్టుకున్నాము. పక్కన కన్‌స్ట్రక్షన్ వాళ్ళు చేసే తప్పు వల్ల మా బిల్డింగ్ కూలుస్తున్నారు‘ అంటూ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. గత రాత్రి హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనం ఉన్నట్టుండి పక్కకు ఒరిగిపోయింది. భవనాన్ని చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే భవనంలో ఉన్న వారికి సమాచారం ఇవ్వడంతో వారంతో భయంతో బయటకు పరుగులు తీశారు. ఒరిగిన బిల్డింగ్ పక్కనే ఇంకో నిర్మాణం చేపట్టగా.. పెద్ద పెద్ద గుంతలు తీయడంతో భవనం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని భవనాన్ని పరిశీలించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బిల్డింగ్‌లో ఉన్న వారిని హుటాహుటిన ఖాళీ చేయించేశారు. భవనం ఒరిగిన విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు అక్కడకు చేరుకున్నారు. అలాగే పలువురు ఒరిగిన భవాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ వార్త ఒక్కసారిగా వైరల్‌గా మారిపోయింది.

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

మెదటిపేజీ తరువాయి

అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమా వేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసు కుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.

## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

మెదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిఫాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరి బిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యు లు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసు కోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవ కాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

## జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు

**న్యూఢిల్లీ, నవంబర్ 20ప్రజాక్షేత్రం:**

బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటు చేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్య క్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమా వేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోకి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, “మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు.” దీనిపై ఎస్. జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశం కర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబి యాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జి20 సద స్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందం గా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబం ధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన దన్నారు. వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

మెదటిపేజీ తరువాయి

బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరివిచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

మెదటిపేజీ తరువాయి

సాధించారు. బండిసంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారాఅంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించు కున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదాపరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

మెదటిపేజీ తరువాయి

“నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పు చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను” అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. “వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం” అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. “మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం” అని తెలిపారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ఆదర్శ కార్మిక నేత కామ్రేడ్ కోలా గురుమూర్తి స్ఫూర్తితో పోరాటాలు

- జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ.




**విశాఖపట్నం, నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

విశాఖ జిల్లా కార్మిక ఉద్యమ నిర్మాత కమ్యూనిస్టు యోధుడు. మున్సిపల్. మెడికల్ ఆర్టీసీ వంటి రంగాలతో పాటు అసంఘటిత రంగ కార్మికులైన నాడు రిక్షా.ముఠా. సినిమా హాల్స్ షాప్స్. పనిచేసే కార్మికులను చైతన్యం చేసి అనేక హక్కుల్ని సాధించిన వీర పోరాట యోధుడు కామ్రేడ్ కోలా గు రుమూర్తి అని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ అన్నారు ఈరోజు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కోలా గురుమూర్తి గారి 32వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా పడాల రమణ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్ రంగంలో వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులు వేతనాల పెంపు ఎన్.ఎం.ఆర్ ఉద్యోగుల ను. రెగ్యులర్ చేయుటకు. ఉద్యోగ భద్రత తదితర అనేక హక్కులని హాజీ లేని పోరాటాల ద్వారా సాధించడంలో కీలక పాత్ర పోషించారు కామ్రేడ్ గురుమూర్తిగారు.. ఏఐటీయుసీ నాయకుడిగా.. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా . జీవీఎంసీలో మొదటి సిపిఐ పార్టీ తరపున కార్పొరేటర్ గా నిత్యం కార్మికలు. ప్రజలతో మమేకమై పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నేటికీ కూడా నిలిచినటువంటి మహాయోధుడు అని. కామ్రేడ్ గురుమూర్తిగారు స్ఫూర్తితో వారు నడిచిన బాటలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పై రాజీలేని పోరాటాల సిద్ధమవుతామని అదే వారికి నిజమైన నివాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కోటా సత్తిబాబు. జీవీఎంసీ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు రాధాకృష్ణారెడ్డి. వీర్రాజు. అనిల్ కుమార్.మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. కే సత్యనారాయణ. కోలా వాణి.లింగాల వెంకటేష్. కిలారి శివ. సబ్బి.రమేష్ కొర్రయి రమేష్. భాస్కర్.సింహాచలం. బంగారయ్య. కరుణాకర్. రాజ్ కుమార్.

## ఘనంగా గ్రంథాలయ 57వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు....



**గాజువాక, నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

జీవీఎంసీ 40వ వార్డు పరిధి షిఫియార్డ్ కాలనీలో గల పౌర గ్రంథాలయంలో అధికారి బి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ వార్షికోత్సవం ముగింపు వేడుకలను 40వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలే భావిభారత పౌరులు నవ సమాజ నిర్మాతలు అని ఈ గ్రంథాలయంలో అనేక వ్యాసరచనతో పాటు అనేక సబ్జెక్టులు నీతి వాక్యాలు ఉంటాయని ఈ గ్రంథాలయంలో చదువుకొని డాక్టర్ అంబేద్కర్ , అబ్దుల్ కలాం , ఇలా ఎంతోమంది ప్రముఖులు అయ్యారని మనం సంపాదించిన సంపదని కాపాడుకోవాలి, కానీ మనం చదివిన చదువు మనల్ని కాపాడుతుంది, మీరంతా మంచి విజ్ఞానులై పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరారు మరి ముఖ్యంగా షిప్యాడ్ కాలనీలో ఉన్న గ్రంథాలయాన్ని గాంధీ గ్రామ్ పశువుల హాస్పిటల్ పక్కన నిర్మించాలని అనేకసార్లు ప్రయత్నం చేయడం జరిగిందని, త్వరలోనే స్థానిక ప్రముఖుల సంప్రదించి పారిశ్రామిక ప్రాంత ప్రజలు వినియోగించే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం అనేక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అంద జేశారు ఈ కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ, మాస్టారు హరినాథ్ , మాస్టర్ మూర్తి , మాస్టారు రవి కిరణ్ , పట్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆరెండ్ల క్రితం మరణించిన వ్యక్తిపై ఎఫ్ ఆర్ ఐ నమోదు

- నర్సాపూర్ పోలీసుల నిర్వాహ విచారణ చేయకుండానే కేసు నమోదు



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్ 20( ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజవర్గం మండల నారాయణపూర్ లో నర్సాపూర్ పోలీసులు ఆరేండ్ల క్రితం మరణించిన వ్యక్తిపై ఎఫ్ఆర్ఐ కేసు నమోదు చేసి కొత్త రికార్డులు సృష్టించారు సివిల్ కేసులో నర్సాపూర్ మండల నారాయణపూర్ గ్రామ శివారులో గల లచ్చి రామ్ తండాలో సర్వేనెంబర్ 200 లో గల కొన్ని సంవత్సరాలుగా భూ వివాదం నడుస్తుంది ఈ వివాదంలో ఐదు మందిపై కేసు నమోదు చేసి నర్సాపూర్ పోలీసులు కేసులో గత ఆరు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తి పట్లోధ్ విటల్ పేరును చేర్చి నట్లు తెలిసింది ఈ తరంతరంగం అంతా ఎస్సై లింగం చేసినట్లు మృతుని తమ్ముడిని కొడుకు మీడియా దృష్టికి తీసుకెళ్లగా మరణించిన తన చిన్నాన్న పై కేసు నమోదు చేసి ఏ 4 గా చేర్చాట్లు తెలిపారు ఈ విషయంపై మృతిని తమ్మునీ కొడుకు విలేకరులతో మాట్లాడుతూ తల చిన్నాన్న చనిపోయిన ఏడు సంవత్సరాల అవుతుందని ఆయన పై కూడా నెలల క్రితం పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు తాము ఎదుటి వాళ్లపై కంప్లైంట్ ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేనిదని తెలిపారు. గ్రామస్తులు చెప్పిన వినకుండా వీడియో తీసిన బాలుడు పై ఎస్సై లింగం వాళ్లపై కేసు నమోదు చేశారని ఆరోపించారు గత 15 సంవత్సరాల క్రితమే తన చిన్నాన అక్కడ ఇటుకల గోడ కట్టారని తెలిపారు ఆ గోడను ఆపోజిట్ వారు ధ్వంసం చేశారని ఆయన అన్నారు సివిల్ కేసులో నర్సాపూర్ ఎస్సై లింగం దూరి కేసు నమోదు చేస్తున్నారని రెవెన్యూ వాళ్లు చూడవలసిన ఈ సమస్యను పోలీసులు కేసు నమోదు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించాడు ఈ విషయంపై మెదక్ ఎస్పీకి కంప్లైంట్ ఇవ్వగా ఇలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోయారు. ఇకనైనా మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వాళ్లపై కేసులు నమోదు చేయాలని బాధితులు తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రం




**నిజామాబాద్ నవంబర్:20(ప్రత్యక్షేత్రం):**

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ అదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ/ఎస్టీ/బీఎఫ్సీ/ఆర్ఎం, బిసి ల అభ్యున్నతి కై ధర్మ సమాజ్ పార్టీ ఈ ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్ ఉంచబోతుంది.విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు ప్రజలకు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసిల్దార్ మాలతి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .పేద ప్రజలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబిసి,ల యొక్క శ్రమతో వారు కట్టే పన్నులతో ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయి కాబట్టి ఆ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య ,ఆత్యాధునికమైన వసతులతో మంచి వైద్యం, పనికి తగ్గిన వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదుల ఇల్లు, చేసుకోవడానికి అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో వేలాది మందితో రోడ్డుపైకి వచ్చి కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్, ఉపాధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి కిషన్, కోశాధికారి గంగాధర్, మండల నాయకులు నరసయ్య, గంగాధర్,కిషన్, సాయి,సురేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరు తప్పు చేస్తే: కాలనీలో అందరికీ ఇబ్బంది

- మురుగు కాలువలు నిండి రోడ్లపైకి
- వస్తున్న ఎలాంటి చర్యలు లేవు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిది నవంబర్ 20( ప్రజాక్షేత్రం):**

ఒకరు చేసే నిర్మాణ పనికి అడ్డు చెప్పక వారు చేసే పని వల్ల మురుగు కాలువలు నిండి రోడ్లపైకి వచ్చి ఇతరులకు ఇబ్బంది పెడుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇస్తే కూడా పనిని ఆపాక ప్రజాధనంతో మురుగు కాలువలను శుభ్రం చేశారా తప్ప ఎలాంటి చర్యలు చేపట్టాలేరు ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో





చోటుచేసుకుంది. తాండూర్ మున్సిపల్ పరిధిలోని ఆదర్శ తులసి నగర్ గణపతి దేవాలయ సమీపంలో ఓ భవన నిర్మాణం జరుగుతుంది అయితే ఆ భవన నిర్మాణం వల్ల ఆ కాలనీలో ఉన్న మురుగు కాలువలో సిమెంట్ బస్తాలు ఇసుక పడి మొత్తం మరుగు కాలువలు నిండుకొని రోడ్లపైకి వచ్చాయి దీంతో స్థానిక ప్రజలకు దుర్వాసన రావడంతో తీవ్ర ఇబ్బంది కలిగింది. ఈ విషయంపై సంబంధిత మున్సిపల్ అధికారులకు స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు ఎక్కువ రావడంతో మున్సిపల్ అధికారులు జెసిబి యంత్రాన్ని పంపించి మరువ కాలువలను కొంతమేర శుభ్రం చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేరు. దీనిపై మున్సిపల్ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పేదవిద్యార్థి ఫీజుకి వాసుపల్లి రూ. 5000 ఆర్థిక సాయం

- విద్యార్థిని రానివ్వని పాఠశాల యాజమాన్యంతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి
- తిరిగి బడికి వెళ్లేలా వాసుపల్లి చేసిన కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు



**విశాఖ, దక్షిణం నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

ఓ కార్పొరేటర్ పాఠశాల ఫీజు కట్టే స్తోమత లేని ఓ మధ్యతరగతి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి ఆదుకున్నారు. పది రోజులుగా ఫీజు కట్టలేదని స్కూల్‌కి ప్రవేశమివ్వని పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. 39 వ వార్డు కోట వీధి కి చెందిన షేక్ కరిష్మా కుమారుడు షేక్ రెహన్ భాష నాలుగో తరగతి నారాయణ స్కూల్ అక్కయపాలెంలో చదువుతున్నాడు. ఫీజు కట్టలేని పరిస్థితుల్లో వాసుపల్లి వద్దకు వచ్చి సమస్య చెప్పి వేడుకున్నారు. స్పందించిన వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సాయం అందించి తిరిగి పాఠశాలలో విద్యను అభ్యసించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, ప్రతి ఒక్కరు చదువు కోవాలన్నారు. ఆశయంతోనే తాను నడుపుతున్న విద్యాలయాల్లో పేదలకు ఫీజుల్లో రాయితీతో పాటు ఉచిత విద్యను కూడా అందించే విద్యార్థులు తమ వద్ద ఉన్నారని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన అమ్మవడి చదువు మధ్యలో ఆపేసే పేద విద్యార్థులను కూడా మళ్లీ పాఠశాలలకు వెళ్లే విధంగా మలిచిందని వాసుపల్లి గుర్తు చేశారు. కార్పొరేటర్ స్థాయిలో విద్య, వైద్యం పేదలకు అందించే ఏకైక నాయకులు దివంగత రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. తాను చేసే సేవా కార్యక్రమంలో విద్యాదానం ఎంతో సంతృప్తిని ఇస్తుందని వాసుపల్లి తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**మాగనూరు నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో వందమంది విద్యార్థులు అస్వస్థకు గురైన ఘటన మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు కొద్దిసేపటికి తీవ్ర అస్వస్థకు గురై వాంతులు విరోచనాలు చేసుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. దాదాపు 100 మంది విద్యార్థులు స్పృహ లేకుండా పడిపోవడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## దివ్యాంగుల టోర్నమెంట్ గోడ పత్రికను ఆవిష్కరించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ వైజాగ్ సిటీ

- ఉరుకూటి చైతన్య మరియు టోర్నమెంట్ నిర్వాహకులు ఆధ్వర్యంలో....






**విశాఖపట్నం, నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలి సారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ బ్రత బగ్చి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ ని ఆవిష్కరించారు, అనంతరం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా జరుగుతున్న దివ్యంగుల టోర్నమెంట్ లో పోలీస్ డిపార్ట్మెంట్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ నిర్వహణకు సపోర్ట్ గా నిలిచిన ఊరుకూటీ చైతన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి చైతన్య (సోషల్ ఆక్టివిటీస్, %చీ ఎ =ౢా ఫీ%) విశాఖ విజయనగరం శ్రీకాకుళం జిల్లాల హ్యూమన్ రైట్స్ (ప్రెసిడెంట్ది) ప్రసాద్ యాదవ్ (%చీఎౢాఫీ%) సోషల్ మీడియా , దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మణికంఠ, హేమ సుందర్, వరప్రసాద్, అజయ్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్,

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖ, దక్షిణం నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.అల్లిపురం, చలువతోట ప్రాంతంలో బుధవారం ఉదయం నిర్వహించిన మత్స్యకారుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.డాక్టర్ బి.ర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ ఆశయాలను పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలని అభిలాషించారు. మత్స్యకారులను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం చేపట్టిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి చేపల పెంపకం ద్వారా జీవనోపాధి లభిస్తుందని అన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకారుల సంఘం సభ్యురాలు చెల్లూరు నూకాలమ్మ,నాగభూషన్, నల్లయ్య, చెల్లూరు బుజ్జి, కృష్ణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
గురువారం 21 నవంబర్ 2024

# వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలి

**దమ్మపేట నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు జమేధారుబంజర్, గురవయిగూడెం గ్రామాలలో లో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిన జనరల్ బాడీలో అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘ%శీ% జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ నూపా భాస్కర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం వ్యవసాయ కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసినారు.కానీ ఈరోజు వరకు కూడా వ్యవసాయ కార్మికులకు అన్న ప్రకారం ఇవ్వలేదు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు వ్యవసాయ మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు కానీ జీవన భృతి ఇవ్వలేకపోవడంతో కార్మికులు వలస వెళ్తున్నారు అక్కడకు వెళ్లి అడ్డా కూలీలుగా మారి జీవితం దుర్భరంగా





గడుపుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు 12,000 జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ఇంతవరకు చేయలేదు ఎకరానికి 15000 రైతు భరోసా ఇస్తానని ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదు అందుకు వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తుంది.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కురసం ముత్యాలరావు, తమా రాముడు, పండూరి వీరబాబు, ఊకె మహేష్, కుంజా కాంతారవు, కొరస శ్రీను, తాటి ముత్యాలరావు,గడ్డం పుష్ప, తాటి రాఘవమ్మ, కిసరి కమల తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

- నిలదీసిన ఆనంద్ కృష్ణారెడ్డి



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోబొల్లారం మున్సిపాలిటీలోని ప్రధాన రహదారి హనుమాన్ టెంపుల్ దగ్గర రోడ్డు తవ్వి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ఇప్పటికీ బొల్లారం కమీషనర్ తన దృష్టిలో లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఆ రోడ్డు బొల్లారం ప్రధాన రహదారి అలాంటి రోడ్డు తవ్వి వదిలేసారు. ఈదారి మీదుగా కొన్ని వేల మంది ప్రయాణాలు సాగిస్తారు అని తెలిసి కూడా రోడ్డు నిర్మాణం గురించి బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ని ఫోన్ లో సంప్రదించగా ఆమె ఆ రోడ్డు నిర్మాణం గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులు గురించి కమీషనర్ కు సరైన అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్టకరం. అధికారులు మొద్దు నిద్ర పోతున్నారు అని అనడానికి సాక్ష్యం గా ఈ రోడ్డు నిర్మాణం సజీవ సాక్ష్యం. ఇప్పటికైనా కమీషనర్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, లేని పక్షంలో అధికారుల నిర్లక్ష్య తీరుపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.

## ప్రజా పాలన ప్రజలకు దీవెన

- ఆరు గ్యారెంటీలపై అద్భుత కళా ప్రదర్శన.



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 20**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల కళాయాత్రలో భాగంగా ప్రజా పాలనకు ఏడాది కావస్తున్న శుభ సందర్భంలో ప్రజా విజయోత్సవాలు జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు.కొండాపూర్ మండలంలోని మల్కాపూర్, మారేపల్లి గ్రామాలతో పాటు కొండాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట - పాట - మాట' ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలకు పెంపు వంటి తదితర పథకాలకు సంబంధించి పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.

## ఘనంగా ముగిసిన రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన

**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల జూనియర్ కళాశాల విక్రమ్ అంబలాల్ సారాబాయి ప్రాంగణంలో ఈనెల 18 నుంచి మూడురోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా ముగిసింది ఈ కార్యక్రమ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి ప్రతి విభాగాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసి వసతులు కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలలనుంచి వచ్చిన సుమారు 4000 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో దాదాపుగా 900 పైగా ప్రాజెక్ట్ లను విద్యార్థులు ప్రదర్శించగా సీనియర్, జూనియర్, ఐటీడీఏ విభాగాలుగా విభజించి న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రాజెక్టను ఆవిష్కరించిన 48 మంది విద్యార్థులును ఎంపిక చేసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలతో పాటు ప్రభుత్వ మెమంటోలు అందించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సదస్సులో జిల్లానుంచి ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడటంతో ప్రత్యేకంగా అభినందించింది మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గారు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు, ఎస్పీ రోహిత్ రాజ్ గారు, విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి గారు, జిల్లా సైన్స్ అధికారి చల పతి రాజుగారు, సోషల్ వెల్ఫేర్ గురుకులాల జోనల్ అధికారిణి స్వరూప రాణి గారు, విద్యాశాఖ డైరెక్టర్ మరియు పలువురు అధికారులు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గారు, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు గారు, పలువురు ప్రముఖులతో పాటు, అన్నపురెడ్డిపల్లి %ం% అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## వైజ్ఞానిక సదస్సు విజయవంతంలో భాగమైన సిబ్బంది కాళ్ళు కడిగిన ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక సదస్సులో 4000 వేలమంది విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులకు మూడురోజులపాటు సుమారుగా పదివేల మందికి శుభ్రమైన భోజనం వండి వడ్డించిన వంటమనుషులను కేటరింగ్ సిబ్బందిని అభినందించి వారందరి కాళ్ళు కడిగి నూతన వస్త్రాలు అందించి న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు.



## శీతకాలంలో పండించే పంట రైతులకు శిక్షణ

- డి డి ఎస్ కే వి కే వి
- డాక్టర్ శైలజ శాస్త్రవేత్తలు



**సంగారెడ్డి జిల్లా నవంబరు 21 జహీరాబాద్( ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామంలో డి డి ఎస్ కే వి కే శాస్త్రవేత్తలు శిక్షణ కార్యక్రమం, క్షేత్ర సందర్శన మరియు మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు శాస్త్రవేత్తలతో మమేకమై పి ఆర్ ఏ కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా కెవికె శాస్త్రవేత్తలు శీతాకాలంలో పండించే కూరగాయలపైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త శైలజ కూరగాయలు, పసుపు, అల్లం, పళ్ళతోటలు పూల తోటలకు రబీలో వేసుకునే పంటలు కు మెలకువలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి ప్రియాంక మాట్లాడుతూ కేవీకే లో మట్టి పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, అలాగే వర్మీ కంపోస్టు పెంట ఎరువు లభిస్తాయని వ్యవసాయ మరియు ఉద్యాన వాణిజ్య పంటలకు కావలసిన సలహాలు సూచనలు శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవచ్చు అని తెలిపారు. అలానే చిరుధాన్యాల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమం తో పాటుగా మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల నుండి వచ్చిన విద్యార్థినులు పి ఆర్ ఏ చేసి రైతులతో మమేకమై వ్యవసాయ పాడి పరిశ్రమ కు సంబంధించిన స్థితిగతులు సమస్యల రైతులతో చర్చించి గ్రామాన్ని పటాల రూపంలో చిత్రీకరించి రైతులకు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారితో కూడి రైతులు



శ్రీనివాసరెడ్డి పసుపు పంటను పరిశీలించి వేరు పురుగు సమస్యను గుర్తించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ పురుగు రావడం ద్వారా పంట నాశనం అవుతుందని అది రాకుండా ఉండడానికి విత్తన శుద్ధి ఖచ్చితంగా చేసుకోవాలని శ్రీమతి శైలజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుచరిత శరణ్య కేవీకే శాస్త్రవేత్తలు శైలజ డాక్టర్ సాయి ప్రియాంక, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మాధవి రైతులు షరీఫ్ ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జనార్దన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



## పీతల మూర్తి యాదవ్ తుగ్లక్ కార్పొరేటర్

- మూర్తి యాదవ్‌కు ఓటేస్తే చేతిలో బొచ్చు పెట్టాడు
- వీధి వ్యాపారుల ఆవేదన



**విశాఖపట్నం, నవంబర్ 20(ప్రజాక్షేత్రం) :**

ఆర్థికంగా నష్టపోయాను. ఇదే నా చివరి అవకాశమని చేతులు కాళ్లు పట్టుకుంటే పీతల మూర్తికే ఓటేశం. ఆయన గెలిచాక మా చేతిలో బొచ్చు పెట్టి అడుక్కోమంటున్నారని వీధి వ్యాపారాలు ఆవేదన వ్యక్తం చేశారు.22వ వార్డులో స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దుకాణాలన్నీ ధ్వంసం చేయించడంతో రోడ్డు పాలైన వీధివ్యాపారులంతా బుధవారం జీవీఎంసీ ఎదురుగా భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొట్టిన పీతల మూర్తిని బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపెద్ద నాయకుల అక్రమాలు గురించి మాట్లాడే పితల మూర్తి పెద్ద అక్రమార్కుడిని ధ్వజమెత్తారు. వార్డులో పేదల బ్రతుకులు బజారుకీడ్చి, వార్డు బయట ఉత్తముడిగా చలామణి అవుతున్న మోసగాడని మండిపడ్డారు. భిక్షాటనలో పాల్గొన్న న్యాయవాది శ్రీరామ్మూర్తి మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశం అన్న సంగతి 22వ వార్డులోని పీతల మూర్తి మరిచిపోయి తాను సామంత రాజు లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వార్డు ప్రజల ఓట్లతో గెలిచిన పీతల మూర్తి రోడ్లు, వీధిలైట్లు, కాలువలు, పరిశుభ్రత వంటి సమస్యలను వదిలేసి స్థానికుల ఆస్తులపై పడ్డారన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం చిరు వ్యాపారుల కోసం స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. పీతల మూర్తి హైకోర్టులో పిటిషన్ వేస్తే, చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దని కేంద్రం తీసుకువచ్చిన స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ చూపించాల్సిన బాధ్యత జీవీఎంసీ అధికారులపై ఉందని స్పష్టం చేశారు. చిరు వ్యాపారాలను తొలగించడం వల్ల సుమారు 300 మంది తిండి లేకుండా, అద్దెలు కట్టుకోలేక రోడ్డున పడ్డారన్నారు. వార్డులోని ఉన్నత వ్యాపారాలైన ఆల్ఫా టిఫిన్స్, మారుతి ఎలక్ట్రానిక్స్, ఎస్వీఆర్ పండ్ల దుకాణాల లబ్ది కోసం మూర్తి చిరువ్యాపారులపై కక్ష కట్టి తొలగించారని ఆరోపించారు. పీతల మూర్తిని భర్త రఫ్ చేయాలని, స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ కు విరుద్ధంగా వ్యవహరించిన జీవీఎంసీ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ వేశానని వెల్లడించారు. బిక్షాటనలో చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల దుకాణదారులు బొచ్చెలు పట్టుకుని అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.

## న్యాయ సలహాదారుడిగా దమ్మపేట వాసి

**దమ్మపేట నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ నూతన న్యాయ సలహాదారుడిగా దమ్మపేట మండల కేంద్రానికి చెందిన భవాని కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం టీడీఎస్ఏ అధ్యక్షుడు బలు సాని మనీదీప్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా భవానీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

- కరోనాలో చనిపోయిన సంఖ్య కంటే రోడ్డు ప్రమాదం వల్ల చనిపోయిన సంఖ్య ఎక్కువ ఉంది.
- ప్రతి మూడు నిమిషాలకు ఒక్క ప్రాణం రోడ్డు ప్రమాదం వల్లే పోతుంది.
- ట్రాఫిక్ రూల్స్ పాటించి సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించినట్లయితే రోడ్డు ప్రమాదాలు అతి తక్కువ జరుగుతాయి.
- ఎం వి ఐ ఆర్టీఏ అధికారి వివేకానంద రెడ్డి





**నిజామాబాద్ నవంబర్:20(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం అర్గూల్ గ్రామం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం అర్గూల్ లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎమ్,వి,ఐ వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అర్గుల్ గ్రామంలో బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నందు 8,9,10,తరగతి విద్యార్థులకు అలాగే చిన్న క్లాస్ విద్యార్థులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు రోడ్డు యొక్క నియమ నిబంధనలు రోడ్డుపై ఎలా నడవాలి ఎటువైపు నడవాలి.ఎలా క్రాస్ చేయాలి అని ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత అలాగే హెల్మెట్ యొక్క సీట్ బెల్ట్ యొక్క ఆవశ్యకత తెలియజేశామని అన్నారు.అలాగే మన దేశంలో ప్రతి ఏటా సుమారు ఐదు లక్షలకు పైగా ప్రమాదాలు జరుగుతున్నాయి.1,70 వేల వరకు ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక్కరోజులో మూడు నిమిషాలకు ఒక ప్రాణం పోతుంది.అది కేవలం మానవుని తప్పిదం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి.ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా హెల్మెట్ ధరించకుండా,ద్విచక్ర వాహనాలు ఫోర్ వీలర్స్ ఇలాగే మరెన్నో వాహనాల ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయి.మనం రోజు చూస్తూనే ఉన్నామని అన్నారు. 2020లో కరోనా ద్వారా చనిపోయిన జనాభా కంటే రోడ్డు ప్రమాదం వల్ల చనిపోయే జనాభా ఎక్కువ అవుతున్నాయని ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.దీనిని గమనించి రోడ్డు నియమ నిబంధనలు హెల్మెట్ సీట్ బెల్ట్ లాంటివి ధరించాలని వాహనా దారులను కోరారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత,రూల్స్ పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి టి ఓ ఉమామహేశ్వరరావు, ఎం వి ఐ కిరణ్,రాహుల్ జక్రంపల్లి ఎస్సై తిరుపతి, హాస్టల్ వార్డెన్ రాము తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు బహుకరించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

- శివంపేట్ మండల్ పిలుట్ల గ్రామానికి చెందిన ఇరాన్ రాజు నూతన దంపతులకు పుస్తె మెట్టెలు బహూకరించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



**నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజవర్గం పిలుట్ల గ్రామానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవ చేస్తానని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ ఉప అధ్యక్షుడు పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్, ముంద్రాతి బుచ్చి బాలేష్, బొంమిదాల మురళి, దొడ్లే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## 21న రేపు చలో లగాచర్ల వామ పక్షాల పిలుపు జయప్రదం చేయండి



**వికారాబాద్ నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లావామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలా పిలుపులో భాగంగా రేపు చలో లఘు చర్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,తో సిపిఎం, వామ పక్షాల రాష్ట్ర నాయకులు శ్రేణులు పాల్గొంటున్నారు.జిల్లా లోని ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని నేడు జిల్లా కమిటీ సమావేశం పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట రాములు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫార్మా పేరుతో కొడంగల్ ప్రాంతంలోని లగచర్ల రోటి రోటి బండ తండా హకీంపేట్ పోలేపల్లి తదితర తండాలో గ్రామాలలో వేలాది ఎకరాలు ఫార్మ పేరుతో ప్రభుత్వం భూమి సేకరిస్తుంది పేదలను ఇబ్బందుల గురిచేస్తూ అక్రమ కేసులు పెట్టి జైల్ లలో పోలీస్ స్టేషన్లో నిర్భ%శీ%దిచడం సారి కాదు. దీన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం పేదలను ఇబ్బందులు పెడుతూ భూములు తీసుకోవడం అన్యాయం. 2013 యాక్ట్ ప్రకారం పేదలకు గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులపై గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని రేపు చలో లాగచర్లకు జిల్లాలో ఉన్నటువంటి పేదలు గిరిజనులు వామాపక్ష పార్టీల నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా నాయకులు వెంకటయ్య శ్రీనివాస్ చంద్రయ్య సతీష్ నవీన్ సుదర్శన్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు..

## ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి మహాసభకు మంద కృష్ణ మాదిగ రాక

- డిసెంబర్ 5న జరగబోయే మాదిగ విద్యార్థుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహా సభను జయప్రదం చేయండి
- నాని భానుప్రసాద్ ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



**శంకర్ పల్లి నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి విలేకరుల సమావేశంలో నాని భానుప్రసాద్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు అత్యున్నత ధర్మాసనం ఎస్సీల వర్గీకరణ చేసుకొనే అధికారం రాష్ట్రాలకు కలదు అని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేస్తూ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఇప్పటివరకు మూడు నెలలు కావస్తున్న వర్గీకరణ చేయకపోవడంతో పాటు వర్గీకరణ వ్యతిరేకుల శక్తికి తలొగ్గి దానిపై ఎటువంటి స్పందన లేకుండా ఉపాధ్యాయ ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయలేదు గ్రూప్ 4 ఉద్యోగాలలో మరియు గ్రూప్ 1మెయిన్స్ లో అదేవిధంగా గ్రూప్ 3 ఎగ్జామ్స్ కూడా పెట్టారు. ఈ విధంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలన్నీ భర్తీ చేసుకుంటూ పోతే మాదిగ మరియు మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది. కాబట్టిఈ రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా డిసెంబర్ 5వ తారీఖున ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగల మహాత్మ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారుకాబట్టి ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి విద్యార్థులు మరియు నిరుద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

# లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భారణ

- పాడి రైతులకు లాభదాయకం
- పశు వైద్యలు





**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగడంపల్లి మండలం %ఎ%మిర్జంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశు సంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మోగడం పల్లి మండల పశు వైద్యధికారి డా. సునీల్ దత్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత విర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలి అన్నారు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని,, ఝ ర సంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్తవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచు కోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజయ్య గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య ఓస్ శంకర్ అరుణ్ కపిల్ , గోపాలమిత్ర లు రమేష్, శ్రీకాంత్ ,శ్రీనివాస్ పాడి రైతులు , మాజీ సర్పంచ్ లు గోపాల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# అస్వస్థతకు గురైన విద్యార్థులు..

- ఘటనపై సీఎం రేవంత్ సీరియస్..





**హైదరాబాద్ నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 100మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీఎం హుకుం జారీ చేశారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు.బాధిత విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంఘటనకు దారి తీసిన కారణాలపై వెంటనే విచారణ జరిపి, తనకు నివేదికను అందజేయాలని సీఎంవో అధికారులను ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని చెప్పారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో రాజీపడేది లేదని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరికలు జారీ చేశారు. అసలేం జరిగిందంటే.. నారాయణ పేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం మధ్యాహ్నం అన్నం, పప్పు, సాంబారు, గుడ్లతో విద్యార్థు లు భోజనం చేశారు. అయితే కాసేపటి తర్వాత ఒక్కొక్కరుగా అస్వస్థతకు గురవ్వడం ప్రారంభించారు. కళ్లు తిరగడం, వాంతు లు, విరేచనాలతో విద్యార్థులు కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అలాగే స్థానిక వైద్యులను పిలిపించి కొంతమంది విద్యార్థులకు పాఠశాలలోనే ప్రథమ చికిత్స అందించారు. మరి కొంతమంది పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మహబూబ్ నగర్‌కు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే విద్యార్థులను ఎవరి ఇళ్లకు వారు వెళ్లాల్సిందిగా ఉపాధ్యాయులు భయపెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఫుడ్ పాయిజన్ విషయాన్ని దాచేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీచర్లు ప్రయత్నించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్‌ఘని వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. అయితే అప్పటికే పెద్దఎత్తున చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రు లు, విద్యార్థి సంఘాల నాయకులు.. ఘటనకు వంట ఏజెన్సీ, ప్రధానోపాధ్యాయుడే కారణమంటూ ఆయనతో వాగ్వాదానికి దిగారు. విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన కాస్త రాష్ట్రవ్యాప్తంగా సంచలనం గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లగా.. ఆయన అధికారులను విచారణకు ఆదేశించారు.



## ఆల్ ఇండియా టూ క్రిస్టియన్ కౌన్సిల్ వికారాబాద్ వారు ఆధ్వర్యంలో పిడి. సుందర్రావు 75వ జన్మదిన వేడుకలు




**వికారాబాద్ 20 నవంబర్ ప్రజాక్షేత్రం**

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జయశాలి పిడి సుందర్రావు జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి బి టి క్రైస్ట్‌చర్చ్ వికారాబాద్ ప్రిన్సిపల్ బ్రదర్. సుందర్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్. విజయ్ కుమార్ ఏ ఐ టి సి సి ప్రెసిడెంట్ చందర్ పాల్ వైస్ ప్రెసిడెంట్ స్వామిదాస్‌డేవిడ్,శంకర్,సుధాకర్,వీరేష్, నవీన్ నవీన్ కుమార్ మోహన్ రావు రత్నాకర్ సంజయ్‌సాత్విక్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నా రు.

## కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాం

- కాంగ్రెస్ పాలనలో అనాథలుగా మారారు
: మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 20 ప్రజాక్షేత్రం:**

కేసీఆర్ హయాంలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను, ఇటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యతో కూడిన భోజనాన్ని అందించామనాని తెలిపారు. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకాహారాన్ని కూడా అందించలేకపోతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం అందడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అధ్వాన్నంగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉడకని అన్నం, నీళ్ల చారు, నాణ్యత లేని పప్పును అందిస్తున్నారని తెలిపారు. వారానికి మూడుసార్లు ఇచ్చే గుడ్డు కూడా మాయమైందని గుర్తు చేశారు. విద్యార్థులకు గుడ్ల పంపిణీ ఏడాదిగా నిలిచిపోయిందని, బిల్లులు రాక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు 11 నెలలుగా జీతాల్లేవు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు అని చెప్పారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగూ విద్యాశాఖను పట్టించుకోడు కాబట్టి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి పతనం కొడంగల్ నుంచే మొదలు పెడుతా.. పట్నం నరేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**కొడంగల్ నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బుధవారం కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. లగచర్ల దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి పోలీసు కస్టడీ పిటిషన్‌పై కొడంగల్ కోర్టులో విచారణ జరిగింది. నరేందర్‌రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా విచారణకు ఈ నెల 22కు వాయిదా వేసింది.ఈ సందర్భంగా కొడంగల్ కోర్టు ఆవరణలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పతనాన్ని కొడంగల్ నుంచి స్టార్ట్ చేస్తాను. రైతులకు మద్దతిస్తే అక్రమ కేసులు పెడుతారా..? పోలీసు, ఇంటెలిజెన్స్, సీఎం వైఫల్యం వల్ల దాడి జరిగింది. ఆ దాడిని డైవర్షన్ చేసేందుకు నా మీద కేసులు పెట్టిండు. ఈ కేసు కుట్రలో భాగమే. న్యాయస్థానాల మీద గౌరవం, విశ్వాసం ఉన్నది. నిర్దోషిగా నేను బయటకు వస్తాను అని పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాపాలన ప్రచార కళాయాత్రను ప్రారంభించిన కలెక్టర్



**వికారాబాద్ నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన ప్రచార కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లాలో మంగళవారం నుంచి ప్రజా పాలన - విజయోత్సవాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న సందర్భంగా ఈ విజయోత్సవాలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జెండా ఊపి కళా యాత్ర వాహనమును ప్రారంభించారు. విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నేటి నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు 3 మేజర్ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలు కళా ప్రదర్శనల ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లాలో కళాకారులు ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలపై పాటలు పాడుతూ ప్రజా కళా యాత్రను ముందుకు తీసుకెళ్లానున్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ కృష్ణవేణి, సాంస్కృతిక శాఖ కళాకారుల బృందం, జిల్లా పౌర సంబంధాల కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వైపు వైసిపి అసమ్మతి నేతల దృష్టి

**గుంటూరు,నవంబర్20ప్రజాక్షేత్రం:**

వైసిపిలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతిని తమకు అనుకూలంగా మలచుకోవాలని అధికార టిడిపి యోచిస్తోంది. ఇంతకాలం జగన్ నాయకత్వానికి ఎదురులేదని అంతా భావించారు. అయితే ఇదంతా పదవులు ఉన్నంత వరకే అన్నది స్పష్టం అయ్యింది. ఆయా జిల్లాల్లో అసమ్మతి సెగలు మెల్లగా బయటకు వస్తున్నాయి. టిడిపి జోరు పెంచడంతో కొందరు అందులో చేరుతున్నారు. రేపు పదవి రాదు..జగన్ మళ్లీ అధికారంలోకి రాడనుకున్న వారు ఇప్పటి నుంచి తమవంతు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.. అలాంటిదేమీ లేదని నాయకులు ప్రకటించుకున్నా.. రాజకీయాల్లో ఇదంతా సమజంగానే చూడాలి. ఆయా జిల్లాల్లో ఉన్న నేతల గురించి టిడిపి ఆరా తీస్తోందని సమాచారం. మరోవైపు అసంతృప్తితో ఉన్న వారి దారెటన్నది ఇప్పుడు చర్చిస్తున్నారు

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్**



**శంకర్ పల్లి నవంబర్ 20(ప్రజాక్షేత్రం):**

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగాఉండాలని శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోల్పోతున్నారన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని తెలిపారు. పాఠశాలలో ర్యాగింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎస్ఐ సుందరయ్య మాట్లాడుతూ యువత దురలవాట్లకు లోనుకాకుండా పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్మశానంలో కళ్లు తెరిచిన వృద్ధురాలు..

**- భయంతో పరుగులు తీసిన బంధువులు**

**చెన్నై నవంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

తిరుచ్చి జిల్లా వేల్‌కురిచ్చి వద్ద అరవైయేళ్ల బామ్మ మృతదేహానికి అంత్యక్రియలు జరుపుతుండగా ఉన్నట్టుండి ఆమె పైకి లేచి కళ్లు తెరవటంతో బంధువులంతా భయంతో పరుగులు తీశారు. తిరుచ్చి జిల్లాలో కలకలం రేపిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. వేల్‌కురిచ్చిలో నివసిస్తున్న చిన్నమ్మాళ్ (60) వృద్ధాప్యంతో కంటి చూపు మందగించింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఈ నేపథ్యంలో కొద్ది నెలలుగా ఆమె తీవ్రమైన కంటి నొప్పితో బాధపడుతూ మదురైలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. అయినా చూపు రాకపోవడంతో జీవితంపై విరక్తి చెందింది. కంటిలో నొప్పిని భరించలేకపోయింది.చివరకు ఆదివారం సాయంత్రం నొప్పి భరించలేక తోటలో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అపస్మారకస్థితికి చేరింది. దీంతో ఆమె కుమారుడు సుబ్రమణి చికిత్స నిమిత్తం ద్వారకురిచ్చిలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించాడు. వైద్యులు ఆమెకు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమంగా మారటంతో వైద్యులు ఇక ఆమె బ్రతకటం కష్టమని తేల్చి చెప్పారు. దీంతో చిన్నమ్మాళ్ కుమారుడు, కుటుంబ సభ్యులు, బంధువులంతా ఆమెను ఇంటికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు.ఆమెను అంబులెన్స్‌లో తీసుకుని స్వస్థలానికి బయలుదేరారు. మార్గమధ్యంలో అంబులెన్స్ కుదుపులకు చిన్నమ్మాళ్‌కు పెట్టిన వెంటిలేటర్ కిందపడి ఆమె శ్వాస ఆగిపోయింది. దీనితో కుటుంబీకులంతా ఆమె మరణించినట్టు భావించి మృతదేహాన్ని శ్మశానవాటికకు తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఊరి ప్రజలకు, బంధువులకు చిన్నమ్మాళ్ అంత్యక్రియలు శ్మశానవాటికలో జరుగనున్నట్లు ఫోన్ చేశారు. అంబులెన్స్ శ్మశానవాటిక వద్దకు చేరక ముందే ఊరి ప్రజలు, బంధువులు అక్కడికి చేరుకున్నారు.మృతదేహాన్ని ఖననం చేసేందుకు గోయి తవ్వుతుండగా కొంతమంది మహిళలు చిన్నమ్మాళ్‌పై పడి ఏడుస్తున్న సమయంలో ఉన్నట్టుండి చిన్నమ్మాళ్ కళ్లు తెరచి పైకి లేచింది. అది చూసి



కుటుంబీకులు, బంధువులు, ఊరి ప్రజలు తలో దిక్కు పరుగులు తీశారు. పాడెపై నుండి లేచిన చిన్నమ్మాళ్ దాహంగా ఉందని, నీళ్లిమంటూ అడిగింది. కుటుంబ సభ్యులు ధైర్యం చేసుకుని చిన్నమ్మాళ్ దగ్గరగా వెళ్ళి చూసిన మీదట ఆమె ప్రాణాలతోనే ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఆ తర్వాత ఆమెకు నీరు తాగించారు. వెంటనే అంబులెన్స్‌ను రప్పించి చిన్నమ్మాళ్‌ను మెరుగైనచికిత్స కోసం తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పంచాయతీరాజ్ చట్టంలో కీలక మార్పు..

**- ఇక కండిషన్ లేనట్లే..**

**ప్రజాక్షేత్రం తెలంగాణ బ్యూరో:**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తులే అర్హులు. దీనితో చాలా మంది పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ పోటీచేసే అవకాశం కల్పించాలని క్షేత్ర స్థాయిలో డిమాండ్ వస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత చట్టానికి సవరణ చేయాలని భావిస్తున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో టాక్ నడుస్తున్నది.

**త్వరలోనే చట్ట సవరణ**

ఇకపై ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించనుంది. ప్రస్తుత చట్టంలో జూన్1, 1995 తర్వాత మూడో సంతనం ఉన్న వ్యక్తులు పోటీచేసేందుకు అనర్హులు. ఈ నిబంధనను తొలగించాలని చట్టం నుంచి సవరించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ముందుగా సమగ్ర కుటంబ రాజకీయ, ఆర్థిక సర్వే పూర్తయిన వెంటనే, బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్లను ఫైనల్ చేయనున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ, మున్సిపల్ చట్టాలను సవరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ




చట్టంలో సర్పంచులపై వేటు వేసే అధికారం కలెక్టర్లకు అప్పటి ప్రభుత్వం కట్టపెట్టింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినా బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులపై కలెక్టర్లు వేటు వేసే నిబంధనను తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

# చిల్లరగా మాట్లాడుతున్న రేవంత్

**- సిఎం అన్న విసయం మరచి మాటలా**

**- అబద్ధాలు,మోసాలతో అధికారంలోకి వచ్చారు**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**వరంగల్,నవంబర్20ప్రజాక్షేత్రం:**

సీఎం అనే విషయాన్ని మరిచిపోయి రేవంత్ రెడ్డి చిల్లరగా, చీటర్‌గా మాట్లాడుతున్నారని విమర్శలు మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు.తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో టిడిపి ఎమ్మెల్యేలందరం రాజీనామా చేస్తే... రేవంత్‌రెడ్డి తప్పించుకొని తిరిగారని ఆరోపించారు. రేవంత్ మినహా తామంతా టీడీపీలోనే ఉంటూ తెలంగాణ కోసం చంద్రబాబుపై పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అబద్దాలు, మోసాలు, తప్పుడు ప్రమాణాలతో అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. హనుమకొండలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దయాకర్ రావుతోపాటు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కాళోజీ నారాయణరావు గురించి గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి ఏ రోజైనా కలిశారా, పరిచయం చేసుకున్నారా అని నిలదీశారు. ఉద్యమం కోసం అనేకసార్లు కాళోజీని కేసీఆర్ కలిశారని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి ఎమ్మెల్యేలు అప్పట్లో పోరాడితే రేవంత్ రెడ్డి తప్పించుకుని వచ్చారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాక్షసుడు అంటూ రేవంత్ మాట్లాడారని,ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం పోరాడే రాక్షసుడని కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం దేనికైనా తెగిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి తరిమిస్తే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సంవత్సర కాలంలో మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కన పెడితే రేవంత్ బంధువులు కోటీశ్వరులు అవుతున్నారని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏమి అమలు చేశారో చెప్పాలన్నారు. మహిళలకు 2500 నగదు, తులం బంగారం ఏమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక గంజాయి మొక్క అని దాన్ని పీకేయడానికి కాంగ్రెస్ నేతలు



సిద్ధమవుతున్నారని కామెంట్ చేశారు. ప్రజా విజయోత్సవ సభకు ఎంతమంది మంత్రులు వచ్చారు అని దయాకర్ రావు గుర్తు చేశారు. సభకు మంత్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రాలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ల్యాండ్ మాఫియా అని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు అమ్మ అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సభ ఒక వంచన సభ అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి మండిపడ్డారు. నాలుగు లక్షల 25 వేల కోట్లు అప్పుచేసిన కేసీఆర్ వనరులు సృష్టించారని అన్నారు. రేవంత్ రెడ్డి 11 నెలల కాలంలో 85 వేల కోట్లు అప్పు చేశారని ఇలా అప్పు చేసి ఏ పథకాన్ని అమలు చేయకుండా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిందన్నారు. వరంగల్ సభతో రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నట్టు కొడంగల్‌లో కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అధికారులను ప్రజలు తొక్కుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తు న్నారని రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ పౌరుషంతో మహిళలు తిరగబడతారని చెప్పారు. అల్లుడు కోసం ఫార్మసిటి, అన్నదమ్ముల కోసం ఫోర్త్ సిటీ కట్టబెట్టారని రెడ్డి ఆరోపించారు. అదానితో కుమ్మక్కై వియ్యంకునికి ప్రాజెక్టులు కట్టబెడుతున్నారాన్నారు.

# గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

**- హిమాచల్ సర్కార్ తీరుపై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్20ప్రజాక్షేత్రం:**

గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతుందన్నారు. మరి తెలంగాణలో మీరు ఆరు



గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.